01ATP26_01ATP26.qxd 26-08-2023 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 27 ఆగస్టు 2023 పేజీలు : 04

తహశీల్దారు కార్యాలయం (నల్లచెరువు)

పైసా వసూల్...

ప్రతి పనికీ సపరేట్..!

- నల్లచెరువు రెవెన్యూ కార్యాలయంలో అవినీతి తిమింగళం..?
- రెచ్చిపోతున్న రెవెన్యూ కార్యాలయ ఉద్యోగి
- చేయి తడిపితేనే పనులు.. లేకుంటే పడిగాపులే..
- ఆందోళనలో మండల ప్రజలు

కదిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త

ఆ కార్యాలయం చుట్టూ ఎంత తిరిగినా పని కాదు.. ఎన్నిసార్లు అడిగినా సమాధానం ఉండదు. కాసులు ఎవరు ఇస్తే.. వారి పనులు మాత్రం చకచకా జరిగిపోతాయి. మామూళ్లు ఇవ్వకుంటే వారి పరిస్థితి అగమ్యగోచరం. అన్ని అర్హతలు ఉన్నవారు వెళ్లి అడిగితే పలికే నాథుడు ఉండడు. ఎన్ని అర్జీలు పెట్టినా బుట్టదాఖలే. పనులన్నీ పైసా పైనే నడుస్తున్నాయి. కాసులకు కక్రుత్తిపడి అధికారులు చేసిన తప్పిదాలకు పేదలు పడరాని పాట్లు పడుతున్నారు. అవినీతి ర హిత పాలన అందిస్తున్నామని పేదలకు ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, స్వయానా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే చెప్పిన మాటలు ఇవి. కానీ నల్ల చెరువు తహశీల్దారు కార్యాలయం కొందరు అధికారుల వల్ల అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిపోయింది. ఇక్కడ పని జరగాలంటే పైసాలు ఇవ్వాలి. లేకుంటే నిరీక్షన తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమి ఆన్‌లైన్ ప్రక్రియలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పైసాలు ఇచ్చిన వారికి పని చేసి మిగిలిన వారికి ఇబ్బంది పెడుతూన్నరన్న విమర్శలు ఉన్నాయి. నూతన పాస్‌బుక్కులు మంజూరు చేయాలంటే భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

రెచ్చిపోతున్న కార్యాలయ రెవెన్యూ ఉద్యోగి

రెవెన్యూ కార్యాలయంలో ఓ ఉద్యోగి రెచ్చిపోతూ అందిన కాడికి దోచుకుంటున్నారు. అడిగేవారు, ప్రశ్నించేవారు కొరవవడంతో ఇంకేముందిలే అన్నధీమాతో ఇష్టాను సారంగా విధులు నిర్వర్తిస్తూ పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతూన్నయి. అంతా తానేనని కర్యాలయ పనులు ఏవైనా సరే తన వద్దకే రావాలని తేడా వస్తే ఎవరూ కాపాడలేరని కిందిస్థాయి సిబ్బందికి హుకూం జారీ చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో ఏ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే ఆ గ్రామ రెవెన్యూ అధికారి కచ్చితంగా కార్యాలయ

మిగతా 4లో...

సమస్యలు ఏకరువు పెట్టిన ప్రజా ప్రతినిధులు

- జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం : జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ
- ఇంటి వద్దకే వైద్యం సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి ఉషాశ్రీ చరణ్
- వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే అనంత
- సమావేశానికి ముఖ్య ప్రజా ప్రతినిధులు డుమ్మా..
- హాజరైన ఏకైక ఎమ్మెల్యే అనంత

సమావేశంలో పాల్గొన్న మంత్రి, జడ్పి చైర్మన్ కలెక్టర్

జడ్పి సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు

అనంతపురం సిటీ, ఆగస్టు 26 ప్రభాతవార్త

జిల్లా ప్రజా సమస్యల పరిష్కారానికి కీలక వేదిక జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి జిల్లాలోని ముఖ్య ప్రజా ప్రతినిధులు గైర్హాజరు అయ్యారు. జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపిలు, నలుగురు ఎమ్మెల్సీలు కొనసాగుతుండగా కీలకమైన జిల్లా పరిషత్ సమావేశానికి కళ్యాణదుర్గం ఎమ్మెలే య, మంత్రి ఉషాశ్రీచరణ్ సమావేశం మధ్యలో సమావేశానికి హాజరు కాగా, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాత్రం సమావేశం ప్రారంభం నుంచి చివరి వరకు సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యల పట్ల నిబద్ధతను చాటుకున్నారు. జిల్లాలోని సమస్యలను ప్రజా ప్రతినిధులు ఏకరువు పెట్టారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీచరణ్, అర్బన్ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లాకలెక్టర్ గౌతమి, జాయింట్ కలెక్టర్లు కేతన్‌గార్గ్, చేతన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు ప్రజా సమస్యలపై గలమెత్తారు. ఆయా మండలాల పరిధిలోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా మంత్రి ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ.. జిల్లాలోని అంగన్‌వాడీ భవనాలకు నాడునేడు కార్యక్రమంకింద మరమ్మత్తులు చేపట్టడం జరుగుతోందని మరోదశలో ప్రహారీ గోడల నిర్మాణం చేపట్టడం

జరుగుతోందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని బాలింతలు, గర్భవతులకు టేక్ హోం రేషన్ ఇస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకునే దిశగా ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎన్ని అంగన్‌వాడీలకు కాంపౌండ్‌వాల్స్ అవసరం ఉన్నాయో అంచనాలు రూపొందించాలని పిడిలకు సూచించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ జూన్, జులై నెలల్లో ఏఏ రకమైన పంటలు ఎని న్ ఎకరాల్లో సాగు చేశారని అధికారులను ప్రశ్నించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏ రకమైనపంటలు సాగు చేఆయలన్నది రైతులకు అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పిహెచ్ ఆసుపత్రుల్లో నాడు నేడు కార్యక్రమం కింద చేపట్టిన అభివద్ది పనులు వాటి వల్ల వచ్చిన మార్పులు ఏరియా ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది సంఖ్య పెంపు వంటి వాటిపై ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. మనమందరం సమిష్టిగా పని చేసి ఉమ్మడి అనంతపురంజిల్లాలో అభి వృద్ధిపతంలో నడిపిద్దామని పిలుపు నిచ్చారు. ప్రజా ప్రతినిధులు తీసుకొస్తున్న సమస్యల పరిష్కారానికి తమ పాలక వర్గం అత్యధికప్రాధాన్యత నిస్తోందన్నారు. జిల్లాలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికై అన్ని మండలాలకు నిధులు కేటాయించామని ఆయా పనులను పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. ఇళ్లనిర్మాణాల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. జిల్లాక లెక్టర్ గౌతమి మాట్లాడుతూ.. అర్హులందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేసిందన్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాల పురోగతి కనిపించని ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని త్వరితగతిన ఆయా ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో పూర్తిచేయిస్తే నూతనంగా మరిన్ని ఇళ్లను మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా వైద్యంపై జరిగిన చర్చలో అనంతపురంరూరల్ జడ్పిటిసి మాట్లాడుతూ.. ఇటీవల అనంతపురంలో జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుళ్లు బెంగుళూరుకు తరలించే సమయంలో 108 అంబులెన్స్‌లో సరైన ఆక్సీజన్ సౌకర్యంలేక పోవడం వల్లే కానిస్టేబుల్ మృతిచెందారన్న ఆరోపణలు ఉన్నాయని, నిబంధనలను పాటించని అబులెన్స్‌లపై చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా లేపాక్షి, ఓడిసి, ఆత్మకూరు,రొద్దం, ఉరవకొండ, గుమ్మగట్ట మండలాల ఎంపిటిసిలు, జడ్పిటిసిలు వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం, వైద్య కేంద్రాల మరమ్మత్తులు, తదితర సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలనుపరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. రొళ్ల ఎంపిపి కవిత మాట్లాడుతూ.. స్థానిక ఎంపిడిఓ అజాద్‌తోపాటు పలువురు సిబ్బంది మద ంయసేవించి విధులకు హాజరు అవుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకురాగా విచారించి చర్యలు చేపడుతామని

మిగతా 4లో...

కొడుకుది వారాంతం..! తండ్రిది ఆగిత్యం..!

- జేసీ అస్మిత్, జేసీ ప్రభాకర్‌రెడ్డిలపై ఎమ్మెల్యే ఘాటు విమర్శలు
- రాయలచెరువు తెదేపా నాయకులకు హితబోధ

రాయలచెరువులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, ఆగస్టు26, ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గ తెదేపా బాధ్యుడు జేసీ అస్మిత్‌రెడ్డి వారాంతపు రాజకీయాలు చేస్తుంటే ఆయన తండ్రి జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆగిత్యపు రాజకీయాలు చేస్తున్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. ప్రజా సంక్షేమ యాత్రలో భాగంగా ఆయన రాయలచెరువులో పర్యటిస్తూ నగరూరు కూడలిలో శనివారం ప్రసంగించారు. జేసీ అస్మిత్‌రెడ్డి వారానికి ఒకసారి అలా వచ్చి ఇలా కనపడిపోతుంటాడని, ఇక అతని తండ్రి జేసీ ప్రభాకర్‌రెడ్డి మీడియా ముందు, తాడిపత్రి ప్రజల ముందుకు వచ్చి తాడిపత్రికి ఏదో అయిపోతున్నట్లు ఆగిత్యం చేస్తూ రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వీరిలో ఎవరు తమకు నాయకుడో తెలియక తెదేపా నాయకులు, కార్యకర్తలు అయోమ యానికి గురవుతున్నారని, పార్టీ కార్యక్రమాలకు జేసీ అస్మిత్‌రెడ్డిని ముందుంచే ప్రభాకర్‌రెడ్డి వివాదా లకు తెదేపా నాయకులను, కార్య కర్తలను ముందుంచు తున్నారని ఆయన అన్నారు. కేసుల్లో ఇరుక్కునే తెదేపా నాయకులు, కార్యకర్తలు భవిష్యత్తులో విజయ వాడకు తిరగాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్‌రెడ్డి చేపట్టే ప్రతి వివాదాస్పద

మిగతా 2లో...

దివాలా దిశగా ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు..!

ఉరవకొండ టౌన్ బ్యాంకు పాత భవనంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు సాదు కుళ్లాయప్ప, సీఈఓ వేదమూర్తిను చుట్టుముట్టిన డిపాజిటర్లు

- డిపాజిటర్లతో జరిగిన ప్రత్యేక సమావేశంలో బట్టబయలైన వ్యవహారం
- మా డిపాజిట్లు మాకివ్వాలని అధ్యక్షులు, సీఈఓను నిలదీసిన డిపాజిటర్లు
- బ్యాంకు లైసెన్సు రద్దు, సెక్యూరిటీ డిపాజిట్ వెనుక్కు తెప్పించడానికి ససెమిరా
- సెప్టెంబర్ 3న జిల్లా కో ఆపరేటివ్ అధికారి సమక్షంలో నిర్ణయించేలా తీర్మాణం
- 1,300 మంది డిపాజిటర్లకు రూ.4.2 కోట్లు చెల్లించాల్సివున్న బ్యాంకు
- రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియావద్ద రూ.2.94 కోట్ల సెక్యూరిటీ డిపాజిట్లు
- ఇప్పటికే రాజీనామాలు చేసిన ఐదుగురు డైరెక్టర్లు

ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త

90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కల్గిన ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు దివాలా తీసి మూతపడబోతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో డిపాజిటర్లకు ఇవ్వాల్సి 4.2 కోట్ల రూపాయలను చెల్లించలేకపోతున్నామన్న బ్యాంకు పాలకవర్గం, ఇకపై ఈ బ్యాంకును నడపలేమని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియావద్ద సెక్యూరిటీ డిపాజిట్ రూపంలోవున్న 2.94 కోట్ల రూపాయలు వెనక్కు తెచ్చుకొని డిపాజిటర్లకు సెటిల్ చేయడం ఒక్కటే మార్గమని అలా సెటిల్ చేయాలంటే బ్యాంకు లైసెన్సు రద్దు చేయాలని డిపాజిటర్లందరూ తీర్మాణం చేసి ఆర్‌బీఐకు పంపాల్సి ఉంటుందన్న బ్యాంకు పాలకవర్గం ప్రతిపాదనను డిపాజిటర్లు ముక్తకంఠంతో తిరస్కరించారు. డిపాజిటర్ల అభిప్రాయం తెలుసుకునేందుకుగాను శనివారం పట్టణంలోని గాంధీబజార్‌లోగల బ్యాంకు పాత భవనంలో బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి అధ్యక్షతన సీఈఓ వేదమూర్తి ఆధ్వర్యంలో డిపాజిటర్లతో ప్రత్యేక సమావేశం జరిగింది. బ్యాంకు పాలకవర్గ ప్రతిపాదనకు డిపాజిటర్లు ససేమిరా అంటూ సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం తెచ్చుకున్నా డిపాజిటర్లమైన మాకు పూర్తి మొత్తం చెల్లించే పరిస్థితి లేనందున మాకు కచ్చితమైన హామీ కోసం జిల్లా అధికారులతో సమావేశం పెట్టాలని పట్టుబట్టారు. దీంతో సెప్టెంబర్ 3న ఆదివారం జిల్లా కో ఆపరేటివ్ అధికారి సమక్షంలో సమావేశం జరుపాలని తీర్మాణం చేశారు. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ పట్టణంలో 1934లో కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఏర్పాటైంది. అంచెలంచెలుగా ఎదుగుతూ గత 2007లో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తింపు పొంది 4,700 మంది వరకు రిజిస్టర్ సభ్యులతో దాదాపు 14 కోట్ల రూపాయల వరకు టర్నోవర్‌కు చేరుకుంది. అయితే పాలకవర్గాల నిర్వహణలోపం, బోగస్ రుణాలు, రికవరీల్లో అక్రమాలతో గత 10 సంవత్సరాలుగా బ్యాంకు నష్టాల్లో కూరుకుపోయింది. ఈ క్రమంలోనే బ్యాంకు మనుగడ ప్రశ్నార్థకమైంది. ఫలితంగా 2021 సెప్టెంబర్ నుండి బ్యాంకులో లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈక్రమంలో బ్యాంకు విశాఖ కో ఆపరేటివ్ బ్యాంకులో విలీనానికి ప్రతిపాదనలు వెళ్లిన పరిస్థితుల్లోనూ ఈ ఏడాది జనవరిలో పాలకవర్గ ఎన్నికలు నిర్వహించగా పోలింగ్ అవసరం లేకుండా ఎన్నిక ఏకగ్రీవమైంది. ఫిబ్రవరి 24న ఆర్బీఐ పిడుగులాంటి సందేశం పంపుతూ బ్యాంకు మనుగడ సాధించాలంటే 2 కోట్ల రూపాయలు షేర్ క్యాపిటల్ (మూలధనం) సేకరించాల్సి ఉంటుందని ఇందుకోసం 6 నెలలు అనగా ఆగస్టు 24 వరకు గడువు విధించింది. అప్పటి

బ్యాంకు వెలుపల ఆందోళన చేస్తున్న డిపాజిటర్లు

వరకు రుణాల సేకరణగా వచ్చిన మొత్తాన్ని డిపాజిటర్లకు రోజుకు కేవలం5 వేల రూపాయల వంతున చెల్లించేలా దిశా నిర్దేశం చేసింది. అయితే పాలకవర్గం ప్రయత్నాలు సఫలీకృతం కాకపోగా కేవలం 15 లక్షలు మాత్రమే షేర్ క్యాపిటల్ సేకరించగలిగింది. ఆర్బీఐ ఇచ్చిన గడువు ముగియగానే డబ్బు చెల్లిస్తామని పాలకవర్గం డిపాజిటర్లకు హామీ ఇచ్చి వుండగా ఆర్‌బీఐ షేర్ క్యాపిటల్ సేకరణకు పాలకవర్గానికి మరో 3 నెలలు గడువు నవంబర్ 24 వరకు ఇచ్చింది. అయితే ఆలోపు ఆర్‌బీఐ నిర్దేశం మేరకు షేర్ క్యాపిటల్ సేకరించడం అసాధ్యమని భావించిన పాలకవర్గం ఆర్‌బీఐలోని సెక్యూరిటీ డిపాజిట్ 2.94 కోట్లను వెనుక్కు తెచ్చి 1,300 మంది డిపాజిటర్లకు ఎఫ్‌డీలు, ఆర్డీలు, సీసీల మొత్తం 4.2 కోట్ల రూపాయలు సెటిల్ చేయాలని నిర్ణయించింది. ఈక్రమంలోనే డిపాజిటర్లతో తీర్మాణం చేయించడానికి శనివార ం సమావేశం ఏర్పాటు చేయగా భారీగా తరలివచ్చిన డిపాజిటర్లు మీరు ఏం చేస్తారో మాకు తెలియదు మా డిపాజిట్లు మాకు చెల్లించాలని పట్టుబట్టడంతో గంధరగోలం నెలకొంది. కూలీ నాలీ చేసుకొని రూపాయి రూపాయి పోగుచేసి బ్యాంకుల్లో వివిధ అవసరాల కోసం డిపాజిట్ చేశామని మా డబ్బులు మాకివ్వండంటూ పట్టుబట్టారు. డిపాజిటర్లైన మహిళలు కంటతడి పెట్టుకొంటూ దుమ్మెత్తి పోశారు.

రుణాలు రూ.2.78 కోట్లు రికవరీ కావాల్సి ఉంది:

బ్యాంకు ద్వారా గృహాల మార్ట్‌గేజ్ కింద ఇచ్చిన 2.7 కోట్లు, బంగారు ఆభరణాల తాకట్టుపెట్టుకొని ఇచ్చిన 8 లక్షల రూపాయలు వసూళు కావాల్సి ఉండగా ఒక కోటి రూపాయలకు పైగానే రివకరీ చేశామని బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి, సీఈఓ వేదమూర్తి వెల్లడించారు. బ్యాంకులో ఎఫ్‌డీలు, ఆర్డీలు, సీసీలు చేసిన

మిగతా 2లో...

కళ్యాణమహోత్సవం ఆలయాల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నేత పిజెఆర్

- వేద పండితులచే వేదమంత్రాల ద్వారా పిజెఆర్‌కి ఘనస్వాగతం

ఆలయ విగ్రహాలప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పిజెఆర్ దృశ్యాలు

అనంతపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త బ్యూరో

గుత్తి మండలం కొత్త పేట బైపాస్ సీమపంలో శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం, పంచముఖి ఆంజినేయస్వామి, శివయ్య, నాగుల విగ్రహాలు నవగ్రహాలు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం భక్తాది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు వ్యయస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జీవానందరెడ్డిని వేద, పండితులచే వేదమంత్రాల ద్వారా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం జీవానందరెడ్డి అక్కడ ఉన్న స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని శివపార్ వతుల కృపాకటాక్షాలతో తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కరిడి కొండ సూరి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, తెలుగు యువత మండల అ ధ్యక్షుడు సుధాకర్‌నాయుడు,చిరు, నాగిరెడ్డి, జైపాల్‌రెడ్డి హనుమంతరెడ్డి, మారుతి వరప్రసాద్‌రెడ్డి, రామలింగారెడ్డి, రాజారెడ్డి, శ్రీరాములు, మున్నా, నారాయణస్వామి, చాంద్‌బాషా, సుంకి రెడ్డి, భాష, అంజి, నాగరాజు, అశోక్, నరేంద్ర, సంజీవ, ఆలయ కమిటీ సభ్యులు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలు మరీ విడ్డూరంగా ఉన్నాయి

- 2019లో మేము దొంగ ఓట్లు వేసుకుంటే.. మీరెలా గెలుస్తారు - మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజం

అనంతపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త బ్యూరో

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చెప్పేవి శ్రీరంగం నీతులు.. చేసేది మాత్రం తప్పుడు పనులని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇష్టాను సారంగా దొంగ ఓట్లు ఎక్కించుకున్న ప్రకాష్‌రెడ్డి మా మీద ఆరోపణలు చేస్తున్నారని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. మీ అన్న చందు, తల్లి ప్రేమకుమారికి రెండు చోట్ల ఓటు హక్కు ఎలా ఉందో సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మీ గ్రామంలో సుమారు 476 వరకు గుర్తించని ఓట్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. ఇలాంటి అక్రమాలు ప్రకాష్‌రెడ్డి చేస్తూ.. పైగా విమర్శలు మాపై చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం ప్రకాష్‌రెడ్డి మాత్రమే కాకుండా మంత్రి పెద్దిరెడ్డి కూడా ఇలాంటి ఆరోపణలే చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2019 ఎన్నికల ముందు తాము 60 లక్షల దొంగ ఓట్లు

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

ఎక్కించుకున్నామని, చెప్పడంచాలా విడ్డూరంగా ఉందన్నారు. ఆయన చెప్పినట్లు మేము దొంగ ఓట్లు ఎక్కించుకుని ఉంటే.. మీరెలా గెలుస్తారని ప్రశ్నించారు. దొంగ ఓట్లు, డబుల్ ఓ ట్లతో గెలుపొంది పచ్చి అబద్దాలు చెబుతూ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. గత ఎన్నికల్లో మా ప్రొద్దుటూరుకు చెందిన వారు వాహనాల్లో తిరుగుతూ హడావుడి చేశారని, ఇప్పుడు ఇంటింటా ఓటర్ సర్వేకి వచ్చిన బిఎల్ఓ, బిఎల్ఏలను మీ సోదరుడు బెదిరిస్తున్నారన్న మాట నిజం కాదా అని నిలదీశారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో కొత్తగా నిర్మిస్తున్న విల్లాస్, ఆలమూరు జగనన్న కాలనీలో ఫేక్ ఆధార్ కార్డులను మార్పింగ్ చేసి కొంతమంది బిఎల్ఓల ద్వారా ఫాం-6లను ఆన్‌లన్‌లో ఎక్కిస్తున్నారన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఇంటి నెంబరు, ఆధార్ నెంబర్లు చెక్ చేసి ఫామ్-6లను యాక్సెప్ట్ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

02ATP27_02ATP27.qxd 26-08-2023 PM 11:17 Page 1

దివాలా దిశగా ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు..!

తనకు 5 లక్షలు రావాలని విలపిస్తున్న డిపాజిటర్ వడ్లమూడి కిష్టమ్మ, 35వేలు రావాలని డిపాజిట్ బాండ్లు చూపిస్తున్న ఆకుకూరల వ్యాపారి మాల మారెక్క

మొదటిపేజి తరువాయి.. దాదాపు 1,300 మంది డిపాజిటర్లకు 4.2 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని అయితే బ్యాంకుకు సంబంధించి ఆర్‌బీఐలో సెక్యూరిటీ డిపాజిట్లుగా 2.94 కోట్ల రూపాయలు ఉండగా బ్యాంకు 2.1 కోట్ల రూపాయలు నష్టాల్లో ఉందన్నారు. రుణాలు రీకవరీచేసి, ఆర్బీఐ నిర్దేశం మేరకు 2 కోట్ల రూపాయలు షేర్ క్యాపిటల్ సమకూర్చుకొని డిపాజిటర్లకు సెటిల్ చేయాలని ఆలోచించి ఆగస్టు 24 వరకు గడవు కోరామని అయితే అది సాధ్యం కాలేదన్నారు. ఇప్పుడు డిపాజిటర్లకు సెటిల్ చేయాలంటే ఆర్‌బీఐలో వున్న సెక్యూరిటీ డిపాజిట్లు తెచ్చుకోవడం ఒక్కటే మార్గమని అందుకే బ్యాంకు లైసెన్సు రద్దుకు ప్రతిపాదనలు చేయడానికి సమావేశం పెట్టామన్నారు. బ్యాంకుకు నష్టాలు రావడానికి కారణాలను వివరిస్తూ ఇతర బ్యాంకుల కంటే ఎఫ్‌డీలకు వడ్డీ ఎక్కువగా ఇవ్వడం, బినామీ లోన్లతో బ్యాంకు సిబ్బంది, పాలకవర్గంలోని కొందరు 50 లక్షల రూపాయలు కాజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వారి నుండి 14.5 లక్షలు రికవరీ చేశామని 51 విచారణ జరుగుతున్నందున నివేదిక రాగానే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

కూలివని చేసి డిపాజిట్లు పెట్టామంటూ విలపించిన డిపాజిటర్లు: భవిశత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని కూలీ నాలీ చేసిన డబ్బును వేలు, లక్ష రూపాయలు బ్యాంకులో డిపాజిట్లు పెడితే బాండ్లు మెచ్యూరిటీ అయి 6 నెలల నుండి ఏడాది కావస్తున్నా డబ్బు చెల్లించకుండా ఇబ్బందులపాలు చేస్తున్నారని పలువురు డిపాజిటర్లు బోరున విలపించారు. వడ్లమూడి మారెక్క అనే డిపాజిటర్ మాట్లాడుతూ తాను 5 లక్షల రూపాయలు డిపాజిట్ పెట్టానని తనకు ఇప్పటివరకు ఒక్కపైసా ఇవ్వలేదన్నారు. రోజుకు 5వేల రూపాయల చొప్పున కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరొక డిపాజిటర్ మాల మారెక్క (ఆకుకూరల వ్యాపారం) మాట్లాడుతూ పైసా పైసా కూడబెట్టి 35వేల డిపాజిట్ చేస్తే డబ్బులివ్వకుండా మోసం చేస్తున్నారని వాపోయారు.

కొడుకుది వారాంతం..! తండ్రిది ఆగిత్యం..!

పెద్దారెడ్డి, సైలా నరసింహయ్యలకు రాయలచెరువు సర్పంచి అరుణ,యాడికి వైస్ ఎంపీపీ హసీనాబేగంల ఘనస్వాగతం , రాయలచెరువు ఎస్సీకాలనీలో అంబేద్కర్‌కు నివాళి, పాదయాత్రలో ఎమ్మెల్యేకు కూర్మాజిపేట వాసుల మద్దతు

మొదటిపేజి తరువాయి.. కార్యక్రమానికి రాయలచెరువుకు చెందిన కొందరు తెదేపా నాయకులు పరుగెత్తి వస్తుంటారని, రేపు కేసుల కోసం కోర్టు చుట్టూ తిరుగుతుంటే మీ కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని, ఇది గమనించి పార్టీ కార్యక్రమాల్లో మినహా జేసీ వ్యక్తిగత వివాదాల్లో పాల్గొనవద్దని హితవు పలికారు. ఎవరి మీద ఎక్కువ కేసులుంటే వారికే ప్రాధన్యతనిస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చెప్పడం చూస్తుంటే తెదేపా కార్యకర్తలను అసాంఘిక కార్యక్రమాలకు ఉసికొలుపుతున్నట్లుందని ఆయన విమర్శించారు. కేసుల విషయంలో జేసీ ప్రభాకర్ రెడ్డిని, తాడిపత్రి మున్సిపాలిటీ తెదేపా కౌన్సిలర్‌లను ఆదర్శంగా తీసుకోమని లోకేష్ చెప్పడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఎమ్మెల్యే విమర్శించారు. అవినీతి అనకొండ లాంటి జేసీ కుటుంబం కావాలో, రైతుబిడ్డనైన తాను కావాలో మీరు మరోసారి తేల్చుకోవాలని ఆయన ప్రజలను కోరారు. రాయలచెరువు అభివృద్ధికి పాటుపడింది వారో మేమో మీకు తెలియనిది కాదని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాపై ఆదరణ చూపిన రాయలచెరువు ప్రజలు ఈ సారి కూడా కొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నగరూరు నుంచి బయలు దేరి తూట్రాళ్లపల్లికి చేరుకోగానే ఎమ్మెల్యే వెంట పాదయాత్రలో పాల్గొన్న వారికి సర్పంచి సంజీవరాయుడు, రామ సుబ్బయ్య, కేశవరెడ్డి తదితరులు అల్పాహారం అందించారు. కూర్మాజిపేటకు రాగానే మహిళలు పెద్దఎత్తున ఎమ్మెల్యేకు మద్దతుగా తరలివచ్చారు. రాయలచెరువు చేరుకున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డికి, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలకు వైస్ ఎంపీపీ హసీనాబేగం, సర్పంచి అరుణలు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రసంగానంతరం రాయలచెరువు ఉన్నత పాఠశాల ఆవరణంలో బస చేశారు.

పంచాయితీ కార్మికుల దీక్ష విరమణ

దీక్ష విరమింప చేస్తున్న సర్పంచ్

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 26, ప్రభాతవార్త

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేస్తున్న పంచాయితీ కార్మికులకు సర్పంచ్ గోవిందు, ఈఓఆర్డీ రాజశేఖర్‌లు స్పష్టమైన హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించారు. సిఐటియు ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం మూడువ రోజు కొనసాగింది. సర్పంచ్ గోవిందు, ఈఓఆర్డీ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ గజ్జల శ్రీనివాసరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రామలింగారెడ్డి దీక్ష శిబిరం వద్దకు చేరుకుని పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించేందుకు వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి జీతాలు చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు అంగీకరించారు. పంచాయితీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలలు జీతాలు, అలాగే స్వచ్ఛకార్మికులు పనిచేసిన కాలానికి గాను సగం రోజులకు వేతానాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించారు. నల్లమాడ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి సబ్బులు, నూనెలు అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీరాములు, కార్మికులు అంజనప్ప, అంజనమ్మ, రత్నమ్మ, భాగ్యమ్మ, సాలమ్మ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా బాబ్‌జాన్

కదిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా బాబ్‌జాన్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు అవకాశం కల్పించిన జిల్లా రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం తనవంతుగా పాటుపడతారని, విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తానని తెలిపారు.

ఉద్యోగుల సేవలు అభినందనీయం

- కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్టిసి ఉద్యోగులు

కదిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త

ఆర్టిసి ఉద్యోగుల సవలు అభినందనీయమని కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరావు తెలిపారు. శనివారం పట్టణంలోని ఆర్టిసి డిపో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించారు. గత ఏడాది కన్నా ప్రస్తుతసంవత్సరం కదిరి డిపోలో ఉద్యోగుల సమిష్టి కషి వల్ల ఖర్చు తగ్గించారని తెలిపారు. తెలుగు భాషను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలియజేసి తెలుగు భాషను ఆదరించాలన్నారు. అంతకు ముందు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డిపో మేనేజర్ మైనుద్దీన్, అసిస్టెంట్ మేనేజర్లు హరిత, హరిమోహన్, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

గురుకులంలో వైద్యశిబిరం

కదిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త

విద్యార్థులకు సలహాలు, సూచనలు అందజేస్తున్న వైద్యాధికారులు

రూరల్ మండల పరిధిలోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకులంలో శనివారం పట్నం మెడికల్ ఆఫీసర్ నిరోష, డా.లక్ష్మిల ఆధ్వర్యంలో వైద్య శిభిరం నిర్వహిం చారు. పాఠశాలలోని 584 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 35 మంది విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్‌డే

బహుమతులు అందచేస్తున్న ప్రిన్సిపాల్ ప్రభాకర్

అమడగూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలంలోని శీతిరెడ్డిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్స్ విద్యార్థులు జూనియర్స్‌కు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్‌డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అలసత వ్వం, నిర్లక్ష్యం ప్రదర్శించరాదన్నారు. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలైని వారి ఆశలను వమ్ము చేయరాదన్నారు. విలువలతో కూడిన విద్యతోనే పోటీ ప్రపంచంలో రాణించగలన్నారు. సీనియర్స్ విద్యార్థులు జూనియర్స్‌కు ఆత్మీయ స్వాగతం పలుకుతూ ఆల్ ది బెస్ట్ చెబుతూ జ్ఞాపికలు అందచేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని హోరెత్తించాయి. అదేవిధంగా మదర్‌థెరిసా జయంతి, బదిలీపై వెళ్లిన పిఎన్ లక్ష్మీకి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రఘునాథరెడ్డి, గంగన్న, షానవాజ్, ఇందాదుల్లా, సూర్యప్రకాష్, నాగేంద్రరెడ్డి, జయరామ్‌నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిసా 113 జయంతి

ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త

వజ్రకరూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గొప్ప మానవతా మూర్తి మదర్ థెరిసా 113వ జయంతి ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.టి.డి.వి.రంగప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జేవీవీ జిల్లా కార్యదర్శి యం.పి.మల్లికార్జున, విశ్రాంత ఎంపీహెచ్ఈఓ పట్టా ఖాజాపీరా, సామాజిక కార్యకర్త బెంజిమన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకాగా మధర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్బేనియా దేశానికి చెందిన ఆగ్నేస్ గోక్షా బొజాక్షు భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీ ఆఫ్ చారిటీను 1950 కోల్‌కత్తాలో స్థాపించి 45 సంవత్సరాలపాటు పేదలకు, రోగులకు, అనాథలకు, మరణశయ్యపై ఉన్నవారికి పరిచర్యలు చేశారన్నారు. ఆమెకు 1980లో భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న బిరుదును అందించారన్నారు. మధర్ థెరిసాను స్ఫూర్తిగా తీసుకొని తోటి వారికి చేతనైనంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ధనుంజయ, అశోకకుమార్, శ్రీనివాసులు, భాగ్యరేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగభద్ర హెచ్ఎల్‌సీకి గండి....

- కొళగల్ వద్ద 78 కి.మీ. వద్ద ఘటన

తుంగభద్ర హెచ్ఎల్‌సీ కాలువకు గండి పడిన దృశ్యం

గండి పడిన చోట పరిశీలన జరిపి పూడ్చివేత చర్యలకు అధికారులు కార్యాచరణలో ఉన్నప్పటి దృశ్యం

బళ్లారి, ఆగస్టు26, ప్రభాతవార్త

తుంగభద్ర హెచ్ఎల్‌సీ కాలువకు బళ్లారి తాలూకా కొళగల్ వద్ద 78 కి.మీ. సమీపంలో భారీ గండి పడింది. దీంతో కాలువ దిగువన గల పంట పొలాల్లోకి కాలువనీరు భారీగా ప్రవహించింది. కాలువకు గండి పడడంతో కొళగల్ గ్రామస్తులు టీబీ బోర్డు అధికారులకు సమాచారం ఇవ్వడంతో కాలువలో నీటి పరిమాణాన్ని మూడు అడుగుల మేరకు తగ్గించి నీరు వృథాగా దిగువన పోకుండా నియంత్రణ చేశారు. గండిపడిన ప్రాంతానికి హుటాహుటిన చేరుకున్న హెచ్ఎల్‌సీ అధికారులు ప్రాంతాన్ని పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు చేపట్టారు. తొలుత రింగు బండ్ నిర్మించి అనంతరం కాలువ రంధ్రం పూడ్చే కార్యాన్ని చేపడతారు. కాలువకు ఎందుకు గండి పడిందన్న కారణం తెలియాల్సి ఉంది. హెచ్ఎల్‌సీ ఎస్ఈ శ్రీకాంత్‌రెడ్డి, ఈఈ రవిచంద్ర తదితర సిబ్బంది సందర్శించి పరిశీలన జరిపారు. ఇప్పటికే గండిపూడ్చివేత కార్యాన్ని చేపట్టినట్లు రాత్రంతా పనులు జరిపి ఆదివారం సాయంత్రానికి పూర్తిస్థాయిలో హెచ్ఎల్‌సీలో నీటి సరఫరా కొనసాగిస్తామని ఘటనా స్థలాన్ని సందర్శించిన రైతులకు హామీ ఇచ్చారు. ఇప్పటికే నాలుగు ప్రొక్లెయిన్‌లు, జేసీబీ యంత్రాలను తెప్పించి గండిపడిన చోట పటిష్టంగా గట్టును నిర్మించే కార్యాన్ని చేపట్టినట్లు తెలిపారు. తుంగభద్ర రైతుసంఘం అధ్యక్షుడు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అసలే వర్షాలు రాకపోవడంతో ఆయకట్టు ప్రాంతంలో ఆలస్యంగా వరినాట్లు రైతులు వేసుకున్నారని, ఇప్పుడు హెచ్ఎల్‌సీ కాలువకు గండి పడడంతో ఆయకట్టు భూములకు నీటి సమస్య తలెత్తిందని, గండి పూడ్చేంతవరకు హెచ్ఎల్‌సీకి అనుబంధంగా ఉన్న 11, 10, 09, 08, 07, 06, 05 ఉప కాలువలకు హెచ్చుగా నీరు విడుదల చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నాసీర్‌హుసేన్ రాకకై కాంగ్రెస్ భారీ ఏర్పాట్లు

- పత్రికాగోష్ఠిలో ఎన్.ప్రతాప్‌రెడ్డి వెల్లడి

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎన్.ప్రతాపరెడ్డి, హుమయూన్‌ఖాన్, పంపాపతి, గాదెప్ప, గుడ్లు రవి

బళ్లారి, ఆగస్టు26, ప్రభాతవార్త

ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ)కి నూతన సభ్యుడిగా ఎంపికైన బళ్లారికి చెందిన రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్‌నాసీర్ హుసేన్ ఆదివారంనాడు బళ్లారికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు జిల్లా కాంగ్రెస్ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నది. ఈ విషయమై స్థానిక ఓ ప్రయివేట్ హోటల్‌లో పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారా ప్రతాప్‌రెడ్డి, హుమయూన్‌ఖాన్ తదితరులు బళ్లారికి చెందిన సయ్యద్‌నాసీర్ హుసేన్‌కు అతి చిన్న వయస్సులోనే ఏఐసీసీ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడిగానూ, కాంగ్రెస్‌లో పార్టీ క్రమశిక్షణతో మెలిగిన వ్యక్తిగా సయ్యద్‌నాసీర్‌హుసేన్‌కు ఏఐసీసీలో విశిష్ట స్థానం ఉన్నదని, నవాజ్‌షరీఫ్ అనంతరం నాసీర్‌హుసేన్‌కు ఏఐసీసీలో సీడబ్ల్యూసీ మెంబర్‌గా ఎన్నుకోవడం బళ్లారి జిల్లాకు ఎంతో ప్రాధాన్యత కల్పించినట్లయ్యిందని పేర్కొన్నారు. బళ్లారిలో విద్యాభ్యాసం చేసి కాంగ్రెస్‌లో కార్యకర్త స్థాయి నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎదిగారని, ఎంపీగా జనపరమైన యోజనలకు తగినన్ని నిధులు విడుదల చేసి అభివృద్ధిపర చర్యలు చేపట్టారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సాధించి జిల్లా అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి తనదైన శైలిలో పాటుపడ్డారని, ఆయన కాంగ్రెస్ పార్టీని సంఘటితం పరిచి ప్రభుత్వాల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సార్వజనికులు సయ్యద్‌నాసీర్‌హుసేన్‌కు భారీ స్థాయిలో స్వాగతం పలికి బృహత్ ఊరేగింపు నిర్వహిస్తారని వెల్లడించారు. ఆదివారం ఉదయం 9 గంటలకు డా.సయ్యద్‌నాసీర్‌హుసేన్ బళ్లారికి చేరుకుంటారు. కౌల్‌బజార్ మొదటి గేటు నుంచి సయ్యద్‌నాసీర్‌హుసేన్‌కు వేలాది మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు చేరుకొని శుభాకాంక్షలు తెలుపుతారని, అక్కడి నుంచి రోడ్డు షో జరుగుతుంది. కౌల్‌బజార్ మెయిన్ రోడ్లపై ఊరేగింపు ద్వారా ఆయన నివాసానికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. నివాసం వద్ద ఇప్పటికే బృహత్ వేదికను నిర్వహించినట్లు తెలిపిన ప్రతాపరెడ్డి, ఇదొక కార్యకర్తలా సంబరాలు జరుపుకునే వేడుక అని తెలిపిన ఆయన, కాంగ్రెస్‌కు చెందిన అన్ని విభాగాలకు చెందిన పదాధికారులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. మహానగరపాలికె మేయర్ డి.త్రివేణి, ఉపమేయర్ జానకమ్మలతో పాటు అన్ని స్టాండింగ్ కమిటీల అధ్యక్షులు, పదాధికారులు, సభ్యులు పాల్గొంటారని చెప్పారు. కాకతాళీయంగా డా.సయ్యద్‌నాసీర్‌హుసేన్ 53వ జన్మదినం కూడా ఆదివారంనాడే ఉండడంతో కార్యకర్తలు భారీ కేకును రూపొందించి పుట్టినరోజు వేడుకలు జరుపుకోనున్నట్లు తెలిపారు. ఏఐసీసీ నాయకుడు, వైనాడ్ ఎంపీ రాహుల్‌గాంధీ బళ్లారిలో జీన్స్ అపెరల్ పార్కు నిర్మాణం చేయతలపెట్టారని తెలిపిన ఆయన, రూ.5 వేల కోట్లు ఇందుకోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరుగుతుంది. నిరుద్యోగ యువతకు సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ప్రారంభించేందుకు ఉద్దేశం పెట్టుకున్నట్లు, ఇందుకోసం 20 ఎకరాల భూమిని సిద్ధం చేస్తున్నట్లు, ఈ బృహత్ యోజనల అమలుకు డా.సయ్యద్‌నాసీర్‌హుసేన్ నేతృత్వంలో కార్యాచరణ జరుగుతుందని చెప్పారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవన నిర్మాణం, రింగు రోడ్ల అభివృద్ధి తదితర ప్రముఖ యోజనలు నాసీర్‌హుసేన్ చేపట్టనున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర, నాసీర్‌హుసేన్‌లు కలిసి జిల్లా అభివృద్ధికి పాటుపడతారని చెప్పారు. ఈ సందర్భంలో మాజీ బుడా అధ్యక్షుడు, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు హుమయూన్‌ఖాన్, కల్లుకంభ పంపాపతి, గుడ్లు రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బళ్లారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలల మధ్య ఒప్పందం

- పరిశోధనలు, ఇతరత్రా విషయాల్లో కొనసాగనున్న పరస్పర సహకారం

ఒప్పంద పత్రాలను మార్చుకొంటున్న అధికారులు

ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బళ్లారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.యం.రాజేష్, బళ్లారి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా॥ కె.చంద్రశేఖర్‌రెడ్డి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం పరిశోధనల విషయంలో పరస్పర సహకారం కొనసాగిస్తూ విద్యార్థులు, అధ్యాపకుల సేవలను వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఇరు కళాశాలల భాగస్వామ్యంతో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు టి.ఎన్.మస్తానప్ప, ఎన్.ఎ.అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమస్యలు ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలి..!

- ఎస్ఎఫ్ఐ సంగ్రామ సైకిల్ యాత్ర బహిరంగ సభలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

క్లాక్‌టవర్ కూడళిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర శుక్రవారం ఉరవకొండకు చేరిన సందర్భంగా శనివారం ఉదయం స్థానిక క్లాక్‌టవర్ కూడళిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హోతూరు పరమేష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జి.ఓబులు మాట్లాడుతూ బీసీ, ఎస్టీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమ హాస్టళ్లలో అనేక రకాల సమస్యలు నెలకొన్నాయని, తాగడానికి మంచినీరు కూడా కరువైందన్నారు. టాయిలెట్ల సౌకర్యంలేక, నాణ్యమైన భోజనం అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు కూడా ప్రభుత్వం చెల్లించకపోవడం దారుణమన్నారు. శిధిలమైన భవనాల్లో బిక్కు బిక్కు మంటూ విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారని వాపోయారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజనాన్ని పునః ప్రారంభించాలని, కేజీబీవీల్లో సమస్యలు పరిష్కరించాలని, జాతీయ నూతన విద్యా విధానం ద్వారా గ్రామీణ విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని పాఠశాలల విలీనాన్ని ఆపేయాలన్నారు. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీకు సొంత భవనం కేటాయించాలని, అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓబులు సైకిల్ తొక్కి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్దార్థ్, ఉపాధ్యక్షులు బంగి శివ, రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, నాయకులు రజిత, సునీత, తరిమెల గిరి, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

రూపానాయక్ తండాలో సామాసంగ్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు

- కాలినడకన ఆలయానికి చేరుకొన్న వివిధ తండాలకు చెందిన గిరిజనులు

సామాసంగ్ ఆలయంవద్ద పూజలు చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా గ్రామంలోగల బంజారాల ఆరాధ్య దైవమైన సామాసంగ్ మహారాజ్ ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శ్రావణ శుద్ధ దశమి శనివారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. పందికుంట, పందికుంట తండాలకు చెందిన భక్తులు కాలినడకన ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం కీర్తనలు, భజనలు చేసి సకాలంలో వర్షాలు కురిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బంజారా జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్ పందికుంట సర్పంచ్ అమర్‌నాథ్, మాజీ సర్పంచ్ శీనానాయక్, దాసునాయక్, సాన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అండ్ రెస్టారెంటు తొలగించకపోతే ఆందోళనలు

- విలేఖరుల సమావేశంలో స్పష్టం చేసిన విద్యార్థి సంఘాలు

ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త

పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో జనావాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న భవాని బార్ అండ్ రెస్టారెంటును తొలగించని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని జీవీఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే పురుషోత్తం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు భీమేష్ తెలిపారు. ప

03ATP26_03ATP26.qxd 26-08-2023 PM 10:20 Page 1

నేడు చిరుజల్లులకు అవకాశం

- రైతు సోదరులకు సూచన

ఆముదపు పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారులు

అనంతపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త బ్యూరో

ఆగస్టు 27వ తేది ఆదివారం చిరుజల్లులు వర్షపాతం సూచనలు క లవు. గరిష్ట ఉష్ణోగ్రత 37.4-38 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత 24.7-25.3 డిగ్రీల సెల్సియస్ నమోదు కావచ్చు అని అధికారులు సూచించారు. వాయువ్యం దిశగా గాలులు గంటకు 8-12 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉంది. గాలిలో తేమ ఉదయం పూట 63-67 శాతం, మధ్యాహ్నం పూట 30-38 శాతం నమోదు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. శనివారం వ్యవసాయ అధికారులు బెలుగుప్ప మండల పరిధిలోని ఆవులెన్న గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు వేరుశనగ, కంది, ఆముదం, పత్తి, ఇతర పంటలు నీటి ఎద్దడికి గురైనందు వల్ల వివిధ పంటలు వాడబడటం గమనించామన్నారు. కావున రైతులు పొటాషియం నైట్రేట్(13:00:45) 5 గ్రాములు లేదా (19:19:19) మూడు 19 ఎరువు లేదా యూరియా 10 గ్రాముల చొప్పున ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. వర్షాధార పంటలైన కంది, ఆముదం పంటలో ఎక్కువ సార్లు అంతరకృషి చేయడం ద్వారా కలుపు నివారణతోపాటుగా నేలకు అచ్ఛాదన కల్పించడం ద్వారా నేలలో తేమ శాతాన్ని రక్షించుకోవచ్చు. ప్రస్తుతం బెట్ట పరిస్థితులు ఉన్నందున బెట్టను తట్టుకోవడానికి ఎ క్కువ వత్తుగా ఉన్న మొక్కలను వత్తు తీయాలి, రైతులు అంతరకృషి చేయడం వల్ల నేల తేమను సంరక్షించడానికి, కలుపు మొక్కలను తొలగించడానికి ఉపయోగపడుతుంది. వర్షాధార పంటలలో అచ్ఛాదన చేయడం వల్ల తేమ సంరక్షించబడును.

బండి శ్రీరాములు హఠాన్మరణం బాధాకరం

- కుటుంబాన్ని పరామర్శించిన

జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇన్‌చార్జ్ టి.సి.వరుణ్

నివాళులు అర్పిస్తున్న జనసేన నాయకులు టిసి.వరుణ్

అనంతపురం అర్బన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

అనంతపురం మాజీ డిప్యూటీ మేయర్ బండి శ్రీరాములు హఠాన్మరం బాధాకరమని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ టిసి.వరుణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న ఆయన శనివారం నివాసనికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక మంచి వ్యక్తిత్వం కలిగిన కుటుంబ సభ్యున్ని కోల్పోవడం చాలా బాధ కలిగిస్తోందన్నారు. వారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఆలూరు

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని లగిశెట్టి చంద్రమోహన్, లగిశెట్టి పద్మావతిల కుమారుడు శ్రీకాంత్-నేహాల వివాహ వేడుకకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరై, నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఈ వివాహ వేడుకల్లో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న బండారు శ్రావణిశ్రీ, ఎంఎస్.రాజు

సమావేశంలో బండారు శ్రావణిశ్రీ , ఎంఎస్.రాజు

శింగనమల, ఆగస్టు 26 ప్రభాతవార్త

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అధ్యక్షతన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు పాల్గొన్నారు.

వైకాపా జిల్లా కోశాధికారిగా శ్రీనివాసులు నాయక్

శింగనమల, ఆగస్టు 26 ప్రభాతవార్త

ఎం.శ్రీనివాసులు నాయక్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారిగా మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామానికి చెందిన ఎం.శ్రీనివాస్‌నాయక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి వైఎస్ఆర్‌సిపి జిల్లా కో శాధికారిగా నియమించినందుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, మండల పరిధిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఉరి వేసుకుని విఆర్ఎ కుమారుడు ఆత్మహత్య

పుట్లూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలంలోని కందికాపుల గ్రామ విఆర్ఎ నరసింహులు కుమారుడు తలారి రాజేంద్రప్రసాద్ (32) శుక్రవారం రాత్రి తన తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తలారి రాజేంద్రప్రసాద్ (ఫైల్‌ఫోటో) →

ఇన్‌చార్జ్ జిసిడిఓ మహేశ్వరి బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

బాధ్యతలు స్వీకరిస్తున్న మహేశ్వరి

అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఇన్‌చార్జ్ గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (జిసిడిఓ)గా మహేశ్వరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేస్తున్న జిసిడిఓ వాణజ దేవి శెట్టూరు ఎంఈఓ-2గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పి గర్ల్స్ హై స్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మహేశ్వరిని ఇన్‌చార్జ్ జిసిడిఓగా నియమిస్తూ దాదాపు 10 రోజుల క్రితం అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా ఇన్‌చార్జ్ జిసిడిఓ డిఈఓ/ఏపిసి వి.నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా ఇన్‌చార్జ్ ఏఎంఓగా చంద్రశేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ అలెస్కోగా గోవిందరెడ్డి, ఇన్‌చార్జ్ ఏఎస్ఓగా రాంప్రసాద్‌రెడ్డిలను కూడా జిల్లా కలెక్టర్‌నియమిస్తూ పది రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ముగ్గురు వారం రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఇన్‌ఆచర్జ్ జిసిడిఓకు సమగ్ర శిక్ష పర్యవేక్షకులు సునీల్‌కుమార్, అసిస్టెంట్ సెక్టోరియల్స్, సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన

స్టాండింగ్ కమిటీలో పాల్గొంటున్న ఎంపి

అనంతపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామంలో పర్యటిం చారు. ఇందులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుల బృందం, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు అనంతపురం ఎంపి తలారి రంగయ్య, తదితర కమిటీ సభ్యులు (ఎంపిపిలు) పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో మదర్‌థెరిసా జయంతి వేడుకలు

మదర్‌థెరిసా జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే వృద్ధాశ్రమంలో శనివారం మదర్‌థెరిసా 114వ జయంతి వేడుకలను ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట మదర్‌థెరిసా చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం బత్తుల ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందికి నిస్వార్థమైన సేవ చేసిన త్యాగశీలి మదర్‌థెరిసా సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథస్వామి

తాడిపత్రిరూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలం కరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం రెండవ శనివారం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార య్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

యల్లనూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

మృతి చెందిన నారాయణస్వామి

మండలంలోని మల్లాగుండ్ల గ్రామానికి చెందిన బోయ నారాయణస్వామి (40) అనే వ్యక్తి ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. నారాయణస్వామి తాగుడుకు బానిసయ్యాడు. తాగుడు మానుకోవాలని తరుచూ భార్య లక్ష్మీదేవి చెబుతున్నప్పటికి వినకపోవడంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. దీంతో జీవితంపై విరక్తి చెందిన నారాయణస్వామి ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

నారాయణ ఫీజుల దోపిడిపై ప్రత్యేక పోరాటానికి దిగుతాం

- దొంగ కోర్సుల పేరుతో దోపిడి చేస్తున్న నారాయణపై ప్రత్యేక ఆందోళన తీవ్రం చేస్తాం..
- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు నాగమధు యాదవ్..

నిరసన తెలియజేస్తున్న ఎన్ఎస్‌యుఐ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో నారాయణ విద్యా సంస్థలు అక్రమంగా ప్రభుత్వ నిబంధనలని తుంగలో తొక్కుతూ యతేచ్ఛగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారని అనంతపురం నగరంలో ఉన్న నారాయణ కళాశాల వద్ద ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు నాగమధుయాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ విద్యసంస్థలు వివిధ రకాల కోర్సుల పేరుతో ఆకర్షనీయమైన పేర్లని పెట్టి విద్యార్థుల వద్ద నుంచి ఒక్కొ కోర్సుకి ఒక్కొ ఫీజు నిర్ణయించి విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు దండుకుంటు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్రప్రధాన కార్యదర్శి సాకే సాయికుమార్, జిల్లా అధ్యక్షులు ఓబులేసు, నగర అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి, పవన్, బిందు, మురళీ, మంజు, ప్రదీప్, శేఖర్ పాల్గొన్నారు.

మధర్‌థెరిస్సా 113వ జయంతి వేడుకలు

మధర్‌థెరిస్సా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయం-అనంతపురంలో మదర్‌తెరిస్సా 113వ జయంతి జరుపుకోవడమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్.ఎం.ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమలు విచ్చేసి మధర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ.. మదర్‌థెరిస్సా టీచర్‌గా భారతదేశానికి వచ్చి కలకత్తా మురికి వాడల్లోని అభాగ్యుల జీవితంలో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, ప్రకాశంజిల్లా కార్యదర్శి కె.ఆదిలక్ష్మి, ఇంతియాజ్ అహ్మద్, రామాంజమ్మ, మల్లికార్జున, సిబ్బంది గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ఫిజిక్స్ వాలా స్కాలర్‌షిప్

పిడబ్ల్యూ ప్రతినిధుల బృందం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త

విద్యను అభ్యసించాలని ఆశయం, ప్రతిభావంతులకు యూనికార్ న్ ఎడ్-టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా 6 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు జెఈఈ, నీట్ విద్యార్థులకు నేషనల్ స్కాలర్‌షిప్‌కు ప్రవేశ పరీక్ష చేపట్టి విద్యార్థులకు పిడబ్ల్యూఎస్ఎస్ఎటి విద్యార్థులకు 200 కోట్ల స్కాలర్‌షిప్‌లను అందించనున్నారు. ఆన్‌లైన్‌లో పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబర్ 15 చివరి తేదిగా నిర్ణయించారు. పరీక్ష ఫలితాలను అక్టోబర్ 20న ప్రకటించనున్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిడబ్ల్యూ ప్రతినిధులు కోరారు. అంకిత్ గుప్తా, సీఈఓ విద్యాపీఠ్ ఆన్‌లైన్, ఫిజిక్స్ వాలా మాట్లాడుతూ.. ఈ పరీక్ష ఎక్కువ మంది విద్యార్థులు ఇంజినీరింగ్ లేదా మెడిసిన్ చదవాలనే వారి కలలను సాధించడంలో సహాయపడింది. గత ఏడాది ఈ పరీక్ష భారీ విజయాన్ని సాధించింది. పరీక్షలకు 1.1 లక్షల మందికిపైగా విద్యార్థులకు మద్దతు అందించగా, రూ.120 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లను అందించామని, ప్రతి విద్యార్థి వారి ఆర్థిక నేపథ్యంలో సంబంధం లేకుండా నాణ్యమైన విద్యను పొందేందుకు అర్హులని మేము విశ్వసిస్తున్నామని తెలిపారు.

అందరికీ అందుబాటులో ఉన్నత విద్య

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ కేంద్రం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అనంతపురంలో డిగ్రీ, పిజి ప్రవేశాల కోసం చివరి తేది సెప్టెంబర్ 05 అని, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎ.శేషారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. డిగ్రీలో బిఎ/బికాం, బిఎస్సీ, పిజిలో ఎంఎ/ఎంకాం/ఎమ్మెల్సీ/ఎంబిఎ, పిజి డిప్లమో కోర్సులు కలవు. అడ్మిషన్ ఆన్‌లైన్ ద్వారా జరుగును. పూర్తి వివరాల కోసం 7382929602 సంప్రదించాలని ఒక ప్రకటనలో సూచించారు.

గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ మీట్ కేంద్ర స్థాయి పోటీలు మొదలు

- ఆగస్టు 27 నుండి 29 వరకు కేంద్ర స్థాయి పోటీలు నిర్వహించబడును

అనంతపురం,క్లాక్‌టవర్ ఆగస్టు 26,ప్రభాతవార్త

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటీ)లోని అభివృద్ధి రోసం క్రీడలు (స్పోర్ట్స్ ఫర్ డెవలప్‌మెంట్) సెక్టార్ జూలై 17 నుండి ఆగస్టు 18 వరకు ఏరియా స్థాయిలో పోటీలలో అర్హత సాధించిన క్రీడాకారులు ఆగస్టు 27వ తేది నుంచి 29వ తేది వరకు అనంత క్రీడా గ్రామంలో కేంద్ర స్థాయిలో జరిగే క్రీడలలో పోటిపడుతున్నారు. ఈ అథ్లెంటిక్స్ మీట్‌లో ఆర్డిటీ పనిచేస్తున్న బుక్కరాయసముద్రం, బత్తలపల్లి, కదిరి, కళ్యాణదుర్గం, ఉరవకొండ, మడకశిర, శ్రీశైలం, ఆదోని ప్రాంతాల నుండి పాల్గొంటున్నారు. 100మీ, 200మీ, 400మీ, 4+100 మీ రిలే పరుగు, లాంగ్ జంప్ మరియు షాట్‌పుట్‌లతో సహా 6 విభిన్న విభాగాలలో పోటీలలో అండర్-15కి చెందిన 35 మందికి పైగా బాలికలు కేంద్ర స్థాయిలో పాల్గొంటున్నారు. 6 సంవత్సరాల తర్వాత గ్రామీణ బాలికల అథ్లెంటిక్స్ మీట్ పున: ప్రారంభించబడింది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పాఠశాలల బాలికలు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు క్రీడలపై అసక్తిని పేంపోందించడానికి ఈ పోటి వేదికను అందిస్తుంది. క్రీడల్లో బాలికల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ పోటీల లక్ష్యం. అనంతపురం స్పోర్ట్స్ అకాడమి డైరెక్టర్ సాయి కృష్ణ పోటిల గురించి మాల్లాడుతూ 2007లో ప్రారంభమైన గ్రామీణ బాలికల అథ్లెంటిక్స్ క్రీడాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బాలికల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి మా ప్రధాన కార్యకలపాలలో ఒకటి అవుట్‌డోర్ స్పోర్ట్స్‌లో పాల్గొనే అమ్మాయిల చుట్టూ ఉన్న లింగ వివక్షతలను తగ్గించడమే అక్ష్యం. గతంలో మాదిరిగానే మేము పాఠశాలల నుండి అద్భుదభైన స్పందన చూశాము. అలాగే ఏరియా స్థాయి

పోటీలకు సిద్ధంగా ఉంచిన ఆర్డిటీ మైదానం

పోటీలలో బాలికల భాగస్వామ్యం పెరిగింది. దాదాపు 350 మంది అథ్లెంట్లను కేంద్ర స్థాయికి స్వాగతించడానికి మేము ఎదురుచూస్తున్నాముమరియు ప్రధాన ఈవెంట్ అథ్లెటిక్స్‌తో పాటు 3 రోజులు ఆరోగ్య మరియు పర్యావరణం, ఆరోగ్య పరీక్షలు మరియు సరదా కార్యక్రమాల ద్వారా నేర్చుకోవడానికి అవగాహన సదస్సులు గొప్ప అవకాశాన్ని అందిస్తాయి అని అన్నారు. మేము ఏరియా స్థాయి నుండి అర్హత పోందిన లథ్లెంట్లందరికీ అతిథ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. కేంద్ర స్థాయి కేవలం క్రీడా కార్యక్రమం మాత్రమే కాకుండా క్రీడల్లో బాలికల వేడుకగా ఉంటుంది. నేర్చుకోవడం సులభతరం చేసి మరియు సమద్రతను ప్రోత్సహించేలా వివిధ కార్యకలాపాలు ఏర్పాటు చేశారు. అని అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ గ్రాస్ రూట్ కోఆర్డినేటర్ వంశీకృష్ణ తెలిపారు.

కార్మికులు సమ్మె చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం

వార్పల రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త

కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న ఆలం బ్రదర్స్

మండలంలోని బి.పప్పూరు గ్రామ సమీపంలో సత్యసాయి నీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించా లని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్వి సభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకటనరసా నాయుడు పేర్కొన్నారు. కార్మికుల సమ్మెకు వారు శనివారం సంఘీభావం తెలుపుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్న సత్యసాయి నీటి పథకానికి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం దుర్మార్గ మన్నారు. గత రెండు రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న నిమ్మకు నీరెత్తి న్నట్లు వ్యవహరిస్తోందని ప్రభుత్వంపై మండి పడ్డారు. కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో వున్న వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిట్టు రంగారెడ్డి, మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు జాఫర్, జిల్లా బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజన్న, తెలుగుయువత చంద్రబాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కుళ్లాయప్ప, పప్పూరు గ్రామ టిడిపి నాయకులు సుధాకర్, సత్తి, గుత్తా నాయుడు, నాని, జయరాం, వెంకటేష్, పెద్దలు నాయుడు, తిరుపత య్య, వెంకటరాముడు, అంజనరెడ్డి, చక్రవర్తి, మహేష్, హరీష్, గణేష్, గంగా నాయుడు, గోవర్ధన్, టిడిపినాయకులు, సత్యసాయికార్మికులు పాల్గొన్నారు.

దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు

- కక్కలపల్లి గ్రామ సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య

అనంతపురం రూరల్,ఆగస్టు26ప్రభాతవార్త

డ్రైనేజీ కాలువులపై స్ప్రే చేయిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండ లం కక్కలపల్లి గ్రామ పంచాయితీలో దోమల వ్యాప్తి చెందకుండా డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వాటీ పైన స్ప్రే కార్యక్రమం నిర్వ హించి దోమల నివారణకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలో దోమల నివారణ కోసం డ్రైనేజీ కాలువల శుభ్రంను ఎప్పటికీ అప్పుడు చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పంచాయితీలో దోమల వ్యాప్తి పెరగకుండా డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించి వాటీ పైన స్ప్రే నిర్వహించి గ్రామ ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల సూచనల మేరకు మందులు పిచికారి చేసుకోవాలి

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

వర్షాధార పంటలైన వేరుశనగ, కంది, ఆముదం, పత్తి, ఇతర పంటలు నీటి ఎద్దడికి గురైనందువల్ల శాస్త్రవేత్తల సూచనల మేరకు రైతులు ఆయా పంటలకు మందులను పిచికారి చేసుకోవాలని జిల్లా వ్ యవ సాయాధికారి ఉమామహేశ్వ రమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఆయా పంటలకు పొటాషియం నైట్రేట్ (13:00:45) 5 గ్రాములు లేదా (19:19:19) మూడు 19 ఎరువు లేదా యూరియా 10 గ్రాముల చొప్పున ఒక లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు మార్లు పిచికారి చేసుకోవాలన్నారు. వర్షాధార పంటలైన కంది, ఆముదం పంటల్లో ఎక్కువ మార్లు అంతరకృషి చేయడం ద్వారా కలుపు నివారణతో పాటుగా నేలకు అచ్ఛాధన కల్పించడం ద్వారా నేలలో తేమ శాతాన్ని రక్షించుకోవచ్చన్నారు. వర్షాధార పంటల్లో అచ్ఛాదన చేయడం వల్ల తేమ సంరక్షించబడుతుందని ఆమె పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా A.SIVASANKAR REDDY, S/o A.RAMI REDDY, H.No.1, RAGHAVARAPA PALLI (V), KURNOOL (D) నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లెమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY

This Property holder Name : A.SIVASANKAR REDDY

SY NO: 443-C, Total: 550 Sq feet

The property is situates in TADIPATRI with the following particulars.

DOC NO: 7920/2010

East: 10 feet Road, South: D.No.1/272-7 of A.Sivasankar reddy, West : open place in sy no. 443-C, North: Open space of R.O.Subbaiah

RAMESWARA REDDY (Advocate), TADIPATRI

కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌ల సమావేశం

- రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

సమావేశంలో పాల్గొన్న దృశ్యం

అనంతపురం,క్లాక్ టవర్ ఆగస్టు 26,ప్రభాతవార్త

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనంతపుర

04ATP13_04ATP13.qxd 26-08-2023 PM 11:04 Page 1

శ్రీఖాద్రీషుని దర్శించుకున్న లోకాయుక్త జస్టిస్ లక్ష్మణరెడ్డి

లోకా యుక్త జస్టిస్ లక్ష్మణరెడ్డి కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

కదిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త

పట్టణంలో వెలసిన శ్రీమత్ఖాద్రి లక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ లక్ష్మణరెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించి స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు తూర్పు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం జస్టిస్ లక్ష్మణ రెడ్డికి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా లోకాయుక్త జస్టిస్ లక్ష్మణరెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు, అధికారులు కమిటీ సభ్యులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసులు రెడ్డి, చైర్మన్ గోపాలకృష్ణ, అర్చకులు అంజనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- శాశ్వత భూ హక్కు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఎంపిటిసి సునీత,భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, ఆగస్టు 26 ప్రభాతవార్త

దీర్ఘకాలంగా నెలకొన్న భూ వివాదాలను పరిష్కరించి యజమానులకు స్థిరాస్తులపై శాశ్వత హక్కులు కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకానికి రూపకల్పన చేశారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నిదన వాడ గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం పత్రాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలకు, పార్టీలకు అతీతంగా భూమి ఎవరి పేరు మీద ఉంటుందో.. ఎవరైతే సాగులో ఉంటారో వారికే శాశ్వతంగా హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద సర్వే చేపట్టలేదని, ప్రజలకు ఉపయోగకరంగా, అక్రమాలకు తావు లేకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవరూ ట్యాంపర్ చేయని విధంగా ఉచితంగా భూ హక్కు పత్రాలను అందిస్తున్నామన్నారు. ఇప్పటి వారికే కాకుండా భవిష్యత్తు తరాల వారికి చాలా ఉపయోగమన్నారు. 1928లో డైక్లాయిడ్ అనే తెల్లదొర సర్వే చేయించి హక్కులు కల్పిస్తే, మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భూమి రీ సర్వే చేయించి శాశ్వత హక్కులు కల్పించారన్నారు. భూ హక్కు పత్రాలు పొందిన రైతులు గుండెల మీద చేయి వేసుకుని నిద్రపోవచ్చన్నారు. మండల వ్యాప్తంగా దాదాపుగా 384 మంది రైతులకు శాశ్వత భూ హక్కు పత్రాలు అందించనున్నట్లు వారందరూ వాలెంటీర్ల వద్ద బయోమెట్రిక్ వేసి భూ హక్కు తీసుకోవచ్చన్నారు. ఏవైనా పొరపాట్లు ఉంటే అధికారులకు తెలియజేస్తే సరిచేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, నాటక అకాడమి చైర్మన్ హరిత, ఎంపిపి యోగేశ్వరి, గ్రామ సర్పంచు శ్యామలమ్మ, ఎంపిటిసి సునీత, వైకాపా నాయకులు చెన్నకేశవులు, నారాయణరెడ్డి, చెన్నకేశవులు, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, మండల సర్వేయర్ గోవిందరాజులు, గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాసంక్షేమయాత్ర

ప్రజా సంక్షేమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, ఆగస్టు 26 ప్రభాతవార్త

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమయాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. శనివారం నిర్వహించిన ప్రజాసంక్షేమయాత్రలో ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఐదవ రోజు ప్రజాసంక్షేమయాత్ర మండలంలోని నగరూరు నుండి బోగాలకట్ట, తూట్రాళ్లపల్లి, రామరాజుపల్లి, కూర్మాజిపేట మీదుగా రాయలచెరువు గ్రామానికి చేరుకుంది. ప్రజా సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాల రమేష్‌బాబు, నగరూరు బ్రహ్మానందరెడ్డి, సర్పంచులు రుక్మాంగదరెడ్డి, సంజీవరాయుడు, తలారి అరుణ, వైస్ఎంపిపి హసీనాబేగం, రషీదు, మెడికల్‌స్టోర్ రవి, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

టిటిడి బోర్డుమెంబర్‌గా అశ్వర్థనాయక్

ఎమ్మెల్యే అనంతను సత్కరిస్తున్న టిటిడి బోర్డుమెంబర్ అశ్వర్థనాయక్

అనంతపురం సిటీ, ఆగస్టు 26 ప్రభాతవార్త

టిటిడి బోర్డు నూతన పాలక మండలి సభ్యులుగా నియమితుడైన అశ్వర్థనాయక్ బుధవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తన ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం నగరంలో తొలి సారిగా టిటిడి బోర్డు మెంబర్‌గా తనకు అవకాశం దక్కడం పట్ల ఆయన ఈసందర్భంగాఆనందం వ్యక్తం చేశారు. ఆమె వెంట పలువురు గిరిజన సంఘంనేతలు పాల్గొన్నారు.

విశేష అలంకరణలో శ్రీ నెట్టికంటుడు

- దాత సహకారంతో దాదాపు రూ.43లక్షల విలువ గల ఆభరణాల అలంకరణ - దాత సేవల వివరాల ప్రకటనలపై అధికారుల తీరులో అలసత్వం...? నిర్లక్ష్యం....? - శ్రీ ఆంజనేయస్వామివారి వాహనంలో శ్రీ సీతారామచంద్ర స్వాముల ప్రాకారోత్సవం - భక్తులతో కిటకిటలాడిన ఆలయం... వసతుల లేమిగా దేవస్థాన ప్రాంగణంలో భక్తులు... - వ్యాపారాల లేమితో దుకాణాల యాజమాన్యం అసహనం - నాణ్యత లేమిగా శ్రీవారి లడ్డు ప్రసాదం అంటూ భక్తజనులు ఆగ్రహం

విశేష అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ నెట్టికంటుడు.

శ్రీవారి అలంకరణలోని ఆభరణాల కానుకలను అందించిన ధాత కుటుంబం., శ్రీవారి ప్రాకారోత్సవ దృశ్యం.

గుంతకల్లు, ఆగస్టు 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానం ఒకటి కాగా మాసములలో విశిష్ట మాసమైన, శ్రీవారికి ప్రీతికరమైన మాసంగా శ్రావణమాసం విశిష్టతగాను, అందులో మంగళవారం, శనివారం అత్యంత ప్రాధాన్యతగా ప్రతీతి. కాగా శ్రావణమాసంలో భాగంగా రెండవ శనివారం దేవస్థానం భక్తుల రాకపోకలతో కిటకిటలాడగా శ్రీవారి మూలవరులు ఓ భక్తుడు తన కుటుంబ సభ్యులు దాదాపు రూ.43లక్షల వ్యయంతో కూడిన విశేషంగా నాణ్యమైన రాళ్లతో పొదిగిన వజ్రకవచం, హస్తములుతో పాటు గత కొద్దిమాసాల క్రితం అందచేసిన కిరీటం, పాదుకలతో పాటు విశేష పుష్పములుతో విశేష అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఇదిలా ఉండగా శ్రీవారికి సమర్పించిన భక్తాదుల వివరాల వెల్లడిలో వారి ఔదార్యానికి గురి ్తంపుగా వారి ఫోటోలను పత్రికల ప్రకటనలకు అందించక గోప్యంగా ఉంచారంటూ సదరు ధాతల పట్ల దేవస్థానం అధికారులు తమ తమ విధుల నిర్వహణలో అలసత్వంలతో కూడిన నిర్లక్ష్యం తీరులో వ్యవహరింపు ధోరణి ఉందని ఆవేదనలు వ్యక ్తం కావడంపై దేవాదాయశాఖ గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికంగా పలువురు భక్తాదులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే దాదాపు రూ.43 లక్షల వ్యయంతో అందించి ధాతృత్వంను ప్రకటించిన ధాత బెంగళూరు వాస్తవ్యులు ధర్మవరం నియోజకవర్గం ఏలుకుంట్ల గ్రామంకు చెందిన కె.రవి,కె.అరుణ దంపతులు, ఆర్ఎ రాజేష్,ఆర్ఎ శశాంక్,సునీత, కుమారి తదితరులు శ్రీవారి అలంకరణ ప్రాధాన్యతగా తమ మ్రొక్కుబడుల రూపంలో శుక్రవారం రాత్రి ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహణతో దేవస్థానం అధికారులకు అందచేశారు. వారు అందించిన వైనం వివరాలను ప్రకటించడంలో అధికారులు తమ విధుల నిర్వహణలో భాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని స్థానికంగా గుసగుసలు ఉండటం గమనార్హం. ఈక్రమంలోనే భక్తాదుల పట్ల అధికారులుగా వారి విధుల సేవలలో శ్రీవారి దర్శన,పూజల సేవలలో భాగంగా కేవలం ధనార్జనే లక్ష్యంగా ఉందని భక్తులు ఆరోపిస్తున్నారు. దేవస్థానంకు చేరుకున్న ఆయా భక్తాదుల పట్ల శ్రీవారి ప్రత్యేక దర్శనాల పేరిట టికెట్ల విక్రయాలుతో,వారికి విడిది ఏర్పాట్ల గదుల సదుపాయాల కల్పనలో వసూలు చేస్తున్న ధరలు వారి జేబులకు చిల్లులుగా ఆకాశాన్నంటిన తీరుండటం గర్హనీయంగా ఉందని సామాన్య సాధారణ భక్తుల ఆవేదనలు మిన్నంటిగా వ్యక్తం అవుతున్న సందర్భాలు లేకపోలేదు. దేవస్థానంకు చేరుకున్న భక్తులకు కల్పించవలసిన సౌకర్యాల పట్ల అధికారులు వైఫల్యం చెందారనడానికి అనేక తార్కాణాలుగా వసతిగదులు దొరకక కొందరు, ఆయా గదుల బాడుగలు అకాశాన్నంటాయన్న తీరులో అధిక ధరలుగా ఉండటంతో పలువురు దేవస్థానం పరిసర ప్రాంతాలలో, పార్కులలో విడిదిగా వసతులుగా నిద్రిస్తున్న తీరులో దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా శ్రీవారి ప్రసాదంగా అందిస్తున్న లడ్డు ప్రసాదం గట్టి పడిన తీరులోను, తయారీలో కలుపుతున్న పలు వస్తువులు నాణ్యత లేమిగాను, కొరతగాను విక్రయాలు సాగిస్తూ భక్తాదులకు నాణ్యత లేమిగా విక్రయాలు సాగిస్తున్న తీరుందని పలువురు భక్తాదులు తీవ్రంగా మండిపడుతూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తీరు లేకపోలేదు. కాగా లడ్డు తయారీలో భాగంగా శ్రీవారి ప్రసాదం తయారీదారులుగా గతంలో బ్రాహ్మణులు విధులు నిర్వహిస్తున్న తీరుండగా ప్రస్తుతం అధికారులు తమ వంతుగా ఓ కాంట్రాక్ట్ నిర్వహణ చర్యలు చేపట్టి బినామీగా కాంట్రాక్టర్ నియామకంతో వారి హస్తగతంలో కమీషన్ ఏజెంట్లుగా అధికారులు గోప్యంగా ఉంటూ ప్రస్తుతం బ్రాహ్మణుల సిబ్బందిని కాదంటూ బెస్త వారి సిబ్బంది నియామకంతో ఆలయ సాంప్రదాయాలకు తిలోదకాలిస్తూ చేతివాటం ప్రదర్శన తీరుందని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవస్థానం సాంప్రదాయాల పద్దతులను నిర్వీర్యం చేస్తూ సొంత జాగీర్దాలుగా ప్రసాదాల తయారీ చేపట్టిన తీరుందన్న విమర్శలుండటం విశేషం. అందులోను సదరు దేవస్థానం కార్యాలయంలో పలువురు ఉద్యోగులు ఫెవికాల్ అతుకులో విధులను నిర్వహిస్తూన్న తీరులో ఆలయ గౌరవాలను భంగకరంగా ప్రవర్తిస్తూ సాంప్రదాయాలను మంటగలుపుతున్నారని స్థానికంగా భక్తులు ఆరోపిస్తున్న తీరుండటంపై రాష్ట్ర దేవాదాయశాఖ అధికారులు దృష్టి సారించి దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని, భక్తాదుల ధాతృత్వం పట్ల మరింత సేవలుగా అందించే విదంగా అధికారుల తీరు ఉండేలా చర్యలు చేపట్టాలని భక్తాదులు డిమాండ్ చేస్తున్నారు. ఈక్రమంలో శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా భక్తాదుల రాకపోకలు రద్దీగా ఉన్నా స్థానికంగా వ్యాపారాలు లేమిగా ఉన్నాయంటూ వ్యాపార సముదాయాల యాజమాన్యం అసహనం తీరులో దిగాలుగా ఉండటం భాధాకరం. శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవంలో భాగంగా శ్రీ ఆంజనేయస్వామివారు శ్రీ సీతారామచంద్రస్వాములు విశేష అలంకరణలో భక్తాదుల సందడిలో విశేషంగా కొనసాగింది.

పైసా వసూల్..

మొదటిపేజి తరువాయి..

ఉద్యోగికి పైసాలు ఇవ్వాల్సిందే. లేకుంటే సున్నితంగా లేనిపోని ఇబ్బందులు పెట్టి సమస్యలు పరిష్కారం చేయకుండా ఆపేస్తారు. ఇదేమని ప్రశ్నిస్తే వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్న సమాచారం లేకపోలేదు. ఇటీవల ఓ గ్రామ రెవెన్యూ అధికారిని బెదిరించి పని నిమిత్తం కార్యాలయానికి వచ్చిన వ్యక్తి దగ్గర డబ్బులు వసూలు చేసి ఇవ్వాలనడంతో గత్యంతరం లేక ఆ గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయం బయటికి వచ్చి డబ్బులు తీసుకుంటుండగా బయట ఉన్న ఒక వ్యక్తి ఆ దృశ్యాన్ని ఫోన్‌లో చిత్రీకరించారు. గమనించిన విఆర్ఓ కార్యాలయ ఉద్యోగికి తెలిపారు. ఇదే విషయంపై విఆర్ఓను ప్రశ్నించిన కొందరు తనకు ఎటువంటి సంబంధం లేదని, పై అధికారి వసూలు చేయాలని చెప్పడంతోతీసుకున్నానని, ఆ తీసుకున్న డబ్బులు ఆ అధికారికి ఇచ్చేశానని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోగ్రామానికి చెందిన ఓ రైతు తన వద్ద డబ్బులు లేవని భూ సమస్య పరిష్కారం చేయాలని ప్రాదేయపడినా ఆ ఉద్యోగి కనికరించలేదు. దీంతో సంబంధిత రైతు అప్పు చేసి వారికి లంచంగా ఇచ్చారని సమాచారం వినిపిస్తోంది. మరికొన్ని గ్రామాల్లో ప్రజలు, లబ్దిదారులు, రైతుల వద్ద డబ్బులు తీసుకుంటున్నట్లు కోకొల్లలుగా ఉన్నాయి.

ప్రతి పనికి సపరేట్ :

ఎవరు ప్రశ్నిస్తారో.. చేసిన తప్పులకు సహకరిస్తారో.. అలాంటి వారిని కార్యాలయంలోని ఉద్యోగి ముందే పసిగట్టి గుట్టు చప్పుడు కాకుండా వారి పనులను చాకచక్యంగా చేయిస్తూ ఉంటాడు. కానీ సామాన్యులు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తే ప్రతి పనికి సప రేటును నిర్ణయించి పైసాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సమస్యలు లేనప్పటికీ ఆ ఉద్యోగి సమస్యను తానే సృష్టించి, పరిష్కారం చేసినట్లు నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్నాడన్న ఆరోపణలు లేకపోలేదు. ఇక్కడ ఇంకొక విచిత్రం ఏమిటంటే పార్టీలకు అతీతంగా డబ్బులు తీసుకుని పనులు చేయిస్తున్నాడు. రెవెన్యూ కార్యకలాపాలు ఆ ఉద్యోగి కనుసన్నల్లో నడుస్తుండటంతో పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ.. పైకి మాత్రం ఏ మీ తెలియనట్లు నటిస్తూ పబ్బం గడుపుతున్నారు. ప్రతి ఫైలుపై సంతకం చేయాలంటే డబ్బులు అప్పజెప్పాలన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

నూతన పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలంటే చేయి తడపాల్సిందే :

నూతన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలంటే మండలంలో గ్రామాన్ని బట్టి రైతును భూమి విలువను బట్టి ఒక రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు మండల వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి. మండలంలో కొందరు విఆర్ఓలు, నిజాయితీగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ వారిని కూడా ఆ ఉద్యోగి బెదిరిస్తున్నట్లు సమాచారం. డబ్బులు ఇవ్వనిదే నూతన పట్టాదారు పాసుపుస్తకాల దరఖాస్తు ఫాంలో సంతకాలు చేయరన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లేనిపోని అడ్డమైన నిబంధనలతో ఫైళ్లను పక్కన పెట్టేస్తున్నారు. దీంతో గత్యంతరం లేక ఆ ఉద్యోగికి డబ్బులు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందన్న విమర్శలు ఉన్నాయి. కొంత మంది విఆర్ఓలు అయితే నేరుగా ఆ ఉద్యోగికే డబ్బులు ఇవ్వాలని తెలియజేసినట్లు సమాచారం. మరికొందరు సిబ్బంది ఆ ఉద్యోగి చెప్పినట్లు తల ఊపుతూ అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మండలాన్ని వదలని రెవెన్యూ ఉద్యోగి :

ఇతర మండలాలకు బదిలీ అయినప్పటికీ పలుకుబడితో నల్లచెరువు మండలానికి ఆ రెవెన్యూ ఉద్యోగి వచ్చారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని నెలలు ఇతరమండలాలకు బదిలీపై వెళ్లాడు. పలుకు బడితో మళ్లీ ఇదే మండలానికి బదిలీపై వచ్చాడు. గతంలో చాలా మంది అధికారులు బదిలీపై వెళ్లారు. కానీ ఈ ఉద్యోగి మాత్రం కొత్త జిల్లాలు ఏర్పడిన అనంతరం పుట్టపర్తి కేంద్రానికి బదిలీ చేసినప్పటికీ కొన్ని నెలల తర్వాత తిరిగి నల్లచెరువు మండలానికి వచ్చేశారు. కదిరికి నల్లచెరువు మండలం సమీపం కావడంతో అలుగుండు, జోగన్నపేట, జాతీయ రహదారి పక్కనున్న భూములకు కోట్లలో ధరలు రావడంతో ఆ రెవెన్యూ అధికారి రియల్టర్లకు కొమ్ముకాస్తూ పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అసైన్‌మెంట్‌లోనూ హవా.. :

నిరుపేదలు భూములపై ఎటువంటి హక్కులు లేకుండా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలను గుర్తించి ప్రభుత్వం పట్టాలు మంజూరుకు సిద్ధం చేసింది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సాగు చేసుకుంటున్న పేదలను గుర్తించి ఫైనల్ లిస్ట్‌ను తయారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రెవెన్యూ అధికారులు నిజమైన రైతులను గుర్తించారు. అయితే అర్హులైన రైతుల నుంచి ఆ రెవెన్యూ ఉద్యోగి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం వినిపిస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నల్లచెరువు రెవెన్యూ కార్యాలయంలోని ఉద్యోగి అవినీతి అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిచర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే విషయంపై తహశీల్దారు రవికుమార్‌ను ఫోన్‌లో వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట మహిళా రైతు ఆత్మహత్యాయత్నం

- రైతుల సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం,లేక పని ఒత్తిడా.
- తహశీల్దార్ కార్యాలయంలోని అధికారులకు ఒక పక్కన ప్రోటోకాల్,మరో పక్కన పని భారం,
- అనంత తహశీల్దార్ కార్యాలయంను రెండుగా విభజించి నెలలు గడుస్తున్న ఇంక వేరు కాని కార్యాలయాలు,
- తహశీల్దార్ కార్యాలయాలు వేరు అయితే పని ఒత్తిడి తగవచ్చును,

అనంతపురం రూరల్,ఆగస్టు26ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఇటుకలపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు ఆత్మహత్యాప్రయత్నం చేసిన సంఘట శనివారం చోటు చేసుకుంది.వివరాలోకి వెళ్ళితే అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 337/8 లో 2 ఎకరాల విస్తర్ణం గల సాగు భూమిని 1988లో జె.గురుస్వామికి డీ పట్టా ఇవ్వడం జరిగింది అప్పటీ నుంచి దాదాపుగా 34 సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటు జీవించడం జరుగుతుందిని జె.గురుస్వామి మరణం తరువాత ఆ భూమిని గురుస్వామి భార్య అయిన జింకల నాగలక్ష్మి పేరు మీద ఆ భూమిని మార్చడం జరగడంతో ఆ భూమిలో జింకల నాగలక్ష్మి వ్యవసాయం చేసుకుంటు జీవించడం జరిగేది,కాని ఆదే గ్రామానికి చెందిన జె.చిన్న నరసింహులు,జె.నగేష్ అనే వారు జింకల నాగలక్ష్మి సాగు భూమిని కబ్జా చేసుకోవడంతో నా భూమి కబ్జాదారుల నుంచి రక్షించి నాకు న్యాయం చేయాలని జింకల నాగలక్ష్మి,24.12.2022 రెవిన్యూ అధికారులకు అర్జీ ఇవ్వడం జరిగింది,ఆమె సమస్యను 10 నెలలుగా రెవిన్యూ అధికారులు పరిష్కరించకపోవడంతో శనివారం రెవిన్యూ కార్యాలయం ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యాప్రయత్నంకు పాల్పడడంతో ఆమెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యమా,లేక పని ఒత్తిడి పెరిపోతుంద అనే సందేహం వ్యక్తం అవుతుంది. తహశీల్దార్ కార్యాలయంలోని అధికారులకు ఒక పక్కన ప్రోటోకాల్,మరో పక్కన రోజు వందల కొద్దీ అర్జీ వస్తుండంతో పని భారం పెరిగి ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. అనంత తహశీల్దార్ కార్యాలయంను రెండుగా విభజించి నెలలు గడుస్తున్న ఇంక తహశీల్దార్ కార్యాలయాలు కాకపోవడంతో అటు అర్బన్ పరిధీలోని ప్రజల సమస్యలు,ఇటు రూరల్ పరిధీలోని భూములకు రేటు పెరగడం వలన భూములు కబ్జాలు అధికం కావడం వలన కబ్జాకు గురైన భూములను కబ్జాదారులనుంచి రక్షించి మా భూములు మాకు ఇప్పిం చాలని రైతులు అనేక మంది అర్జీలు రెవి న్యూ అధికారులకు అందిస్తుండంతో వీటీ వలన రెవిన్యూ అధికారులు పని భారంతో ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. తహశీల్దార్ కార్యాలయాలు వేరు అయితే పని ఒత్తిడి తగవచ్చునని పలువురులు గుసగుసలాడుకోవడం జరుగుతుంది. గ్రామ స్థాయిలోని రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఆర్ఓలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండంతోనే నేడు మహిళా రైతు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాప్రయత్నం కారణమని పలువురు రైతులు వాపోవడం జరుగుతుంది, విఆర్ఓలు ఎవరు డబ్బులు ఇస్తే వారి పనులు త్వరగా చేస్తు డబ్బులు ఇచ్చుకోలేని పేద రైతుల సమస్యలు పరిష్కరానికి సంవత్సరాలు కొలది కాలం గడపడం జరుగుతుంది. మహిళా రైతు ఆత్మహత్యాప్రయత్నంతోనైన విఆర్ఓలు గ్రామ స్థాయిలో రైతులు,ప్రజల సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తారో లేదో వేసి చూడాలి. అదే విధంగా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు అనంత తహశీల్దార్ కార్యాలయాన్ని రెండుగా విభజిస్తారా లేక ఇలాగే ఒకటిగా కొనసాగిస్తారా వేచి చూద్దాం.

ఆత్మహత్యాప్రయత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జింకల నాగలక్ష్మి

డీఈఓగా బాధ్యతలు స్వీకరణ

బాధ్యతుల స్వీకరిస్తున్న డీఈఓ వి.నాగరాజు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసి)గా నాగరాజు నియమిస్తూ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతు స్వీకరించారు. గతంలో డీఈఓగా పని చేస్తున్న సాయిరామ్‌కు బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో గత వారం రోజులుగా బెంగుళూరులోని ఎస్తేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన పూర్తిగా కోలుకుని విధులకు హాజరు కావడానికి సమయం పడుతున్నందున జిల్లా విద్యాశాఖ పాలన కుంటు పడకూడదని అనంతపురం డీఈఓ ఆఫీస్‌లో ఏడి-1గా పని చేస్తున్న వి.నాగరాజుకు డిఇఓ (ఎఫ్ఎసి) బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నూతన డీఈఓ గతంలో పలుమార్లు డిప్యూటీ డీఈఓగా విధులు నిర్వర్తించడం జరిగింది. విద్యాశాఖ అడ్మినిస్ట్రేషన్‌పై బాగా పట్టు కూడా ఉంది. నూతన డిఈఓకు విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉద్యోగులతో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురి ఎంఈఓలు, పలువురు ఉపాధ్యాయులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సమస్యలు ఏకరువు పెట్టిన ప్రజా ప్రతినిధులు

మొదటిపేజి తరువాయి..ఇన్‌చార్జ్ సీఈఓ , జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, తెలిపారు. డిఆర్‌డిఏ పిడి నరసిహారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ 1న నూతనంగా పెన్షన్లుమంజూరైన లబ్దిదారులకు పెన్షన్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత ఉండిపింఛన్లు అందని వారు జాబితాను తమ దృష్టికి తీసుకొస్తే వారికి పింఛన్లు అందించేలా చూస్తామని వారు తెలిపారు. వ్యవసాయంపై జరిగిన చర్చలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రెయిన్‌గన్లు, స్ప్రింక్లర్లు, మోటార్ల పలువురు నేతల వద్ద ఉన్నాయని వాటిని రికవరీ చేయాలని పలు సమావేశాల్లో అధికారుల దృష్టికి తీసుకొస్తున్న సరిగా స్పందించడం లేదని వాటిని రికవరీ చేస్తామా లేదా అన్నది స్పష్టత ఇ వ్వాలని పలువురు ప్రజారపతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్‌గౌతమి, ఇప్పటికే 60 శాతం రికవరీ చేశామని, మిగిలిన వాటిని కూడా రికవరీ చేస్తామని సమాధానం ఇవ్వడంతో సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. సమావేశంలోపలు అంశాలపై, పలుసమస్యలను పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామని వారు భరోసా ఇచ్చారు. సమావేశంలో పలువురుజిల్లా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.